విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

భారీ వర్షాలు హెచ్చరిక నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వచ్చే నాలుగు రోజులు జిల్లాలో భారీగా వర్షాలు కురిసే ప్రమాదం వుందన్న హెచ్చరిక నేపథ్యంలో తీర ప్రాంత మండలాల్లో అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కెవిఎస్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ స్పందన నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో వచ్చే నాలుగు రోజులు 300 నుంచి 400 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ సూచించినందున సోమవారం రాత్రి నుంచి తీర ప్రాంత మండలాల్లో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి మండలంలో ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేసి జిల్లా స్థాయి కంట్రోల్ విభాగంతో అనుసంధానం చేయాలన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బందిని తక్షణ సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులను అప్రమత్తం చేసి తిరిగి వెనుకకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా శాసనసభ్యులు ప్రతిపాదించిన 836 పనులకు ఉత్తర్వులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన పనులను ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలైన పంచాయతీరాజ్ , ఆర్డబ్ల్యూఎస్, ఎస్పీడీసీఎల్, ప్రజారోగ్య శాఖ, మున్సిపల్ ఇంజనీర్లు తక్షణమే మొదలుపెట్టి ఒక వారం రోజుల్లోగా మంచి పురోగతి సాధించాలన్నారు. శాసనసభ్యులు ప్రతిపాదించిన పనులకు సంబంధించి పంచాయతీ తీర్మానాలు చేసి పంపించాలని, పరిపాలన ఆమోదం పొందాలని సూచించారు. మండల స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు పురోగతిని సమీక్షించాలన్నారు. పనులు ప్రారంభించాక మొదటి బిల్లు అప్లోడ్ చేయాలన్నారు. గత నవంబర్లో వచ్చిన వరదలకు పూర్తిగా దెబ్బతిన్న గృహాల నిర్మాణం ఈ నవంబర్ మాసాంతానికి పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. వచ్చే డిసెంబర్ ఒకటో తేదీన మెగా గృహప్రవేశాల మేళ పెద్ద ఎత్తున జరపాల్సి ఉందన్నారు. కనీసం పదివేల గృహాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 3800 గృహాలు పూర్తయ్యాయని, మరో 3 వేల గృహాలు పైకప్పు స్థాయి వరకు వచ్చాయని చెప్పారు. ఇంకా 4 వేల గృహాలు ఎట్టి పరిస్థితుల్లోనైనా సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో 45 శాతం ఇళ్లకు 35 వేల రూపాయలు చొప్పున ఎస్ హెచ్ జి మహిళలకు రుణాలను అందించామని వాటిలో దశలవారి పురోగతిని ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రగతి సాధించేలా చొరవ చూపాలన్నారు. ఎస్.సి.లబ్ధిదారులకు అదనంగా సి ఎస్ ఆర్ నిధులను కూడా సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కల పెంపక కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలన్నారు. శిక్షణ కోసం జిల్లాకు వచ్చిన సహాయ కలెక్టర్ కుమారి జి.విద్యాధరికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖల్లో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మానాద్, శిక్షణలో ఉన్న సహాయ కలెక్టర్ కుమారి విద్యాధరి, నుడా విసి టి.బాపిరెడ్డి, తెలుగు గంగ ప్రత్యేక కలెక్టర్ సుధాకర్, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ ధనలక్ష్మి, డిఆర్డిఏ, డ్వామా, మెప్మా, ఏపీఎంఐపి పిడిలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, రవీంద్ర, శ్రీనివాసులు, డిఇఓ రమేష్, డిటిసి బి. చందర్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, జలవనరుల శాఖ ఎస్.ఈ.లు సుబ్రమణ్యం, రంగ ప్రసాద్, కృష్ణమోహన్, జిల్లా రిజిస్ట్రార్ రామాంజనేయులు, సిపిఓ రాజు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విఎస్‌యులో జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డా. పి రామచంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్లీన్ ఇండియా భాగంగా జిల్లా చేపట్టిన వివిధ కార్యక్రమాల పై సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం, విశ్వవిద్యాలయం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల చేత ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనంద కుమార్ బాబు, ఆచార్య సుజా ఎస్ నాయర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. ప్రభాకర్, డా. సుజయ్, డా. హనుమ రెడ్డి, ఎన్ వై కె డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్, డా. ఏ మహేంద్ర రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియో గం చేసుకోవాలని యస్.పి విజయరావు సూచించారు. జిల్లాలో వచ్చే నెల 12న నేషనల్ లోక్అదాలత్ నిర్వహిస్తున్నట్లు వెల్లడి. లోక్ అదాలత్ ద్వారా సత్వర, శాశ్వత పరిష్కారం లభి స్తుందన్నారు. జిల్లాలో అపరిష్కృతంగా కోర్టు లలో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారిస్తారన్నారు. సివిల్, కొన్ని క్రిమినల్, భార్యాభర్తల మధ్య అపరిష్కృతంగా కోర్టులలో ఉన్న కేసులలో కక్షిదారుల మధ్య సయోధ్య కుదిర్చి ఉభయ పక్షాల వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారాలను లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ గురించి కక్షిదారులు అందరికీ సమాచారం తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ల పోలీస్ అధికారులు, వారి స్టేషన్ పరిధిలో ఉన్న కేసులకు సంబంధించిన కక్షిదారులను, ఇరు వర్గాల వారిని పిలిపించి లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశ్యం తెలియజేయాలని, నేషనల్ లోక్ అదాలత్‌కు హాజరు అయ్యేలా చూడాలని సూచించారు. క్షణిక ఆవేశాలకు లోనై భవిష్యత్ నాశనం చేసుకోకుండా త్వరితగతిన పరిష్కారం కోసం ఇది ఒక మంచి అవకాశమని ఆమోదయోగ్యమైన పరిష్కారాలకు జిల్లా అధికారులకు దిశానిర్దేశ చేశారు.

సచివాలయ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- నెల్లూరు: అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని గ్రద్దగుంట సచివాలయంలో ఎంపీపీ దర్శకుంట శశిరేఖ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ముందు గ్రామ సభ అంటే ఏంటో తెలుసుకోవాలని నీకు తెలియని విషయాలు ఏమైనా ఉంటే వాలంటీర్ ద్వారా ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకొని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. సబ్ రిజిస్ట్రారు పి వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇప్పుడు అందుబాటులో సచివాలయాలు ఉన్నాయని గ్రామస్తులు ఇల్లు సచివాలయంలోని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రభుత్వం నిర్ణయించింది ప్రజల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి సచివాలయ సిబ్బంది మస్తానమ్మ సర్పంచి మల్లికార్జున గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి సమస్యను పట్టించుకోవాలి

విశాలాంధ్ర- కలిగిరి: కలిగిరి మండలం సిద్దనకొండూరు గ్రామ పంచాయతి కార్యదర్శి ప్రియాంక ఇటీవల కావలి సమీపంలో యాక్సిడెంట్ జరిగి గాయాలు అయ్యాయని హాస్పిటల్ లో జాయిన్ అయ్యాయని అన్ని ప్రూఫ్ లతో ఎంపీడీఓ కి తెలిపి తమకు రెండు నెలలు మెడికల్ లివ్ కావాలని సార్ ని అడిగామని సరే అన్నారని, 29 వ తేది న తనకు నోటీసులు పంపారన్నారు. రెండు రోజుల్లో డ్యూటీ లో జాయిన్ అవ్వాలని తెలిపారు. సోమవారం పంచాయతి కార్యదర్శి తల్లి తండ్రిలతో కలిసి ఎంపీడీఓ కలిశాము . సాధారణ సెలవలు అయితే ఇవ్వగలనని, మెడికల్ లివ్ ఇవ్వలేనని సార్ తెలిపారన్నారు. డిపిఓను కలవమన్నారని తెలిపారు. సచివాలయంలో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ లకి మూడు నెలలు శాంక్షన్ చేశారన్నారు. ఓ పంచాయతి కార్యదర్శి గా తనకు మెడికల్ లివ్ కావాలి అని విన్న వించు కున్నాను. కానీ ఎంపీడీఓ దురుసుగా మాట్లాడారన్నారు. ఇప్పటి కయినా సంబంధిత అధికారులు నా బాధను పట్టించు కోవాలని కోరారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర - కావలి : ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్లి అంకయ్య మాట్లాడుతూ కార్మికులకు అండగా ఏఐటీయూసీ పనిచేస్తుందని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం చేసిందని, దాని ఫలితంగా ఎంతో మంది కార్మికులు స్వేచ్ఛగా పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను హరించి, కార్పోరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. కార్మికుల హక్కులను హరించే, కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. కార్మికులందరూ ఏకమై ఒక తాటి మీదకు వచ్చి ఈ చట్టాలను రక్షించుకోవాలని, తద్వారా కార్మికుల మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూ సీ నియోజకవర్గ నాయకుడు చేవూరు కొండయ్య, సీపీఐ నాయకులు నాగరాజు, బోసు, కార్మిక నాయకులు ఆది నారాయణ, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో ఐక్యత ర్యాలీ

పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: భారత మొదట ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏఎస్పేట మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఐక్యత ర్యాలీలు నిర్వహించారు. ఎంపీడీవో ఎం భాస్కర్ ఆధ్వర్యంలో ఎంపీపీ బి పద్మజారెడ్డి, జెడ్పిటిసి దిళ్లపల్లి రాజేశ్వరమ్మ,ల తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు,తో కలిసి సోమవారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు పటేల్ చేసిన సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ప్రసాద్ సచి వాలయ ఉద్యోగులు,సర్పంచ్ భర్త జిలా నీ భాష, హె డ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గుంపర్లపాడు సచివాలయం వద్ద సర్పంచ్ రంగారెడ్డి ఎంపీటీసీ ముడీ స్వాతి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు గ్రామ ప్రజలు సర్దార్ వల్ల బాబాయ్ పటేల్ తిరమాటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ర్యాలీ నిర్వహించారు.

పరిసరాల శుభ్రత పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- కోవూరు: సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇన మడుగు లో సోమవారం గ్రామ సభను వివిధ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులు, ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు తాగు నీటిపై జలజీవన్ మిషన్ స్టాఫ్, గాలి సుహాసిని మాట్లాడుతూ తాగు నీటి ఇబ్బంది తలెత్త కుండా ఉండేందుకు ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకొని ఆర్వో వాటర్ ప్లాంట్ లను గ్రామాల్లో ఏర్పాటు చేశారని, అన్నారు. వైద్యం గురించి డాక్టర్లు వివరించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, స్థానిక ఎంపీటీసీ సునీల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మణికంత, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యత లేని భోజనం

విశాలాంధ్ర - కావలి : మునిసి పాలిటీ పరిధి లోని ముసునూ రు 15వ వార్డు జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాణ్యతలేని భోజనం పెడుతూ విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడు తున్నారని, తాగు నీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని సిపిఐ కావలి నియోజక వర్గ జాయింట్ సెక్రటరీ పి బోసు ఆరోపించారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం నాణ్యత లోపించిందని, విద్యార్థులు కడుపు నొప్పితో బాధ పడుతున్నారని, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యతమైన భోజనం, తాగు నీరు వసతి కల్పించాలని, విద్యార్థుల ఆరోగ్యం కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగరాజు, చేవూరు కొండయ్య పాల్గొన్నారు.

విద్యార్థినులకు క్రీడా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఎఎస్‌పేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో చదువుతున్న విద్యార్థినులకు అవసరమైన క్రీడా సామాగ్రిని ఆత్మకూర్లోని డాక్టర్ బి సుందర్ రామిరెడ్డి వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ షకీలా చేయూతతో సాధిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం లో చదువుతున్న విద్యార్థినులకు అవసరమైన క్రీడా సామాగ్రి లేకపోవటతో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఆత్మకూర్ రెడ్ క్రాస్ అధ్యక్షులు సాదిక్ హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లారు .దాంతో ఆయన స్పందించి బిఎస్ఆర్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ షకీలా దృష్టికి విషయం తీసుకెళ్లారు. దాంతో స్పందించిన డాక్టర్ షకీలా విద్యార్థినిలకు అవసరమైన మెటీరియల్ అందించేందుకు ముందుకు వచ్చారు. వేలాది రూపాయల సొంత నిధులతో మెటీరియల్ కొనుగోలు చేసి విద్యార్థినులకు అందించారు. సోమ వారం విద్యాలయం ఆవరణలో ఎంఈఓ జ్యోతి, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాదిక్ హుస్సేన్ చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. విద్యార్థినుల భవిష్యత్తు కోసం సొంత ఖర్చులతో క్రీడా మెటీరియల్ అందించిన డాక్టర్ షకీలా కు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి , ఉపాధ్యాయి ని లు, విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలియజేశారు. భారతదేశపు మొదటి భారత ఉప ప్రధానమంత్రి గా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈరోజు గుంపర్లపాడు సచివాలయం నందు సర్పంచ్ రంగారెడ్డి ఎంపీటీసీ స్వాతి వైఎస్ఆర్పిపి నాయకుడు సిరిగిరి వెంకటేశ్వర్లు రెడ్డి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు.

రన్ ఫర్ యూనిటీలో ఎస్పీ ఉత్సాహం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్స వాలు", భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి నేషనల్ యూనిటీ డే వేడుకలను పురస్కరించుకొని యూనిటీ రన్ నిర్వహించారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో జెండా ఊపి యూనిటీ రన్ ను ఎస్పీ విజయరావు ప్రారంభించారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్ నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు నిర్విరామంగా ఎస్పీ పరిగెత్తారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఇతర అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, యువతతో దేశ అంతర్గత భద్రతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. దేశ సమగ్రతను కాపాడిన ఉక్కుమనిషి సంకల్పాన్ని దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలి ఎస్పీ సూచించారు. పటేల్ అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యత, సౌభ్రాతృత్వం, అంతర్గత భద్రతకు ప్రతీ ఒక్కరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి, ఆర్మీ,నేవీ విద్యార్థులతో సరదాగా ముచ్చటించి, బాగా చదవాలని విద్యార్థులకు ఎస్పీ సూచించారు.

విఎస్‌యు డిగ్రీ ఐదు, ఆరవ అడ్వాన్స్ సప్లమెంటరీ సెమిస్టర్ పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలో అక్టోబర్ 27 నుంచి డిగ్రీ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మొదలయ్యాయి. సోమవారం ఉదయం జరిగిన డిగ్రీ ఐదోవ సెమిస్టర్ పరీక్షలో మొత్తం 134 మంది విద్యార్థులకు 130 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలకు నలుగురు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ఆరవ సెమిస్టరు పరీక్షలో మొత్తం 147 మంది విద్యార్థులకు 144 మంది విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు గైర్హాజర య్యారు. పరీక్ష కేంద్రం విఆర్ఐఎఎస్ నెల్లూరులో ఒక విద్యార్థి డీబార్ అయ్యారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కోవిడ్ 19 నిబంధనలను పాటిస్తూ విద్యార్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మాస్కులు ను తప్పనిసరి చేస్తూ భౌతిక దూరం పాటిస్తూ పరీక్షలు నిర్వహించారని పరీక్షల నిర్వాహణాధికారి డా.ఆర్.ప్రభాకర్ తెలిపారు.

చేపల పట్టడంలో సొసైటీ సభ్యుల మధ్య వివాదం

విశాలాంధ్ర- రాపూరు: గత కొద్ది రోజులుగా రాపూరు పెద్ద చెరువులో చేపలు పట్టే విషయం పై చేపల సొసైటీ డైరెక్టర్‌లు, సభ్యుల మధ్య వివాదం రావడంతో సోమవారం జిల్లా ఫిష్ డెవలప్‌మెంటు అధికారి సురేష్ బాబు చేపల సొసైటి డైరెక్టర్లు, సొసైటీ సభ్యులతో చర్చించారని జూలై నుండి ప్రభుత్వం చేపలు పట్టకూడదని ఆదేశాలున్నాయని, ఎవ్వరూ చేపలు పట్టారాదని, నిబంధనలు ఉల్లంఘించి చేపలు పడితే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా ఫిష్ డెవలప్‌మెంట్ అధికారి సురేష్ బాబు తెలిపారు. వీరితో పాటు రాపూరు మండల గ్రామ మత్స్య సహాయకులు కమల, మత్స్య సొసైటీ డైరెక్టర్లు, సభ్యు లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్స్ నమోదు పై బిజెపి సమావేశం

విశాలాంధ్ర-కోవూరు: త్వరలో జరగనున్న తూర్పు రాయలసీమ పట్ట భద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై ఓటర్లు నమోదుపై అవ గాహన సమావేశాన్ని కోవూరు లో సోమవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలి పించేందుకు బిజెపి కోవూరులో బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు, తేలపల్లి రాఘవయ్య, మారం విజయలక్ష్మి, ఇండ్ల వెంకట రాఘవేంద్ర, మారుబోయిన శ్రీనివాసులు, మండలం అధ్యక్షులు, ఐన కోట రాఘవయ్య కాస శ్రీని వాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం తుది శ్వాస వరకు పోరాడిన మహోన్నత మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని నెల్లూరుకు చెందిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కేవీ చలమయ్య తెలిపారు. ఆమె వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 38 వ వర్ధంతి వేడుకలు ఇందిరా భవన్ లో ఘనంగా జరిగాయి. ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డీసీసీ ఉపాధ్యక్షులు బాల సుధాకర్, సిటీ ఇంచార్జీ ఫయాజ్, జిల్లా యువజన అధ్యక్షులు పప్పర్తి గణేష్ బాబు, మైనారిటీ అధ్యక్షులు అల్లావుద్దీన్,మా భాషా, యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్ రెడ్డి, శ్రీనివాసులు,సాయికృష్ణ, రామకృ ష్ణ, వేణు, కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అగ్రిగోల్డ్ బాధితులు తమకు న్యాయం చేయాలని సోమవారం మండల రెవెన్యూ ఆఫీసులకు వెళ్లి ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. ఇందులో భాగంగా నెల్లూరునగరంలో ఎమ్మార్వోని కలసి తమ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలపాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల పాటి రామదాసు, సుబ్రహ్మణ్యం,రంగారావు, రెహ్మాన్, రామ్మోహన్, సత్యం, గంగాధర్ పాల్గొన్నారు.

రాపూరు తహశీల్దారుగా శ్యామ్ సుందర్‌రాజు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు తహశీల్దార్‌గా శ్యామ్ సుందర్ రాజు బాధ్యతలు చేపట్టారు. గతంలో రాపూరు లో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేశారు.

ఓట్ల నమోదులో కోటంరెడ్డి టీమ్ భేష్

- టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఓటర్ల నమోదు ప్రక్రియను సిటీ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి టీమ్ చక్కగా నిర్వహి స్తోందని టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ అభినందించారు. పార్టీ కార్యాలయంలో సిటీ నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ గత కొన్ని రోజులుగా పనిచేస్తోంది. ఓటర్ల నమోదు ప్రక్రియను పక్కాగా నిర్వహిస్తోంది. క్షేత్ర స్థాయిలో యువతకు ఓటు మీద అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ కార్యాలయంలో ఉన్న క్యాంప్ ను కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. కోటంరెడ్డితో మాట్లాడారు. జరుగుతున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సిటీ నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 3వేల పైచిలుకు ఓట్లను నమోదు చేయించారన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డిని, ఆయన స్పెషల్ టీమ్ ను కంచర్ల శ్రీకాంత్ అభినందించారు.

నాగసముద్రం పంచాయతీ గ్రామసభ

విశాలాంధ్ర- కలిగిరి: కలిగిరి మండలంలోని నాగసముద్రం పంచాయతి లోని సచివాలయంలో జాతీయ సమైక్యత దినోత్స వం సందర్భంగా పంచాయతి సర్పంచ్ అధ్యక్షతన డి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సమైక్యత ప్రతిజ్ఞ చేశారని మండల విస్తరణ అధికారి వెలుగోటి మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఏ దేశ మేగినా, ఎన్ని భాషలు నేర్చినా భారతదేశ ఐక్యత ను, సమగ్రతను, సౌభ్రాతత్వాన్ని, ఔన్నత్యాన్ని కాపాడటానికి యువత సిద్ధంగా ఉండాలని యువత కు పిలుపునిచ్చారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పాటిస్తున్న జాతీయ ఐక్యతా దినోత్సవం రోజున స్వతంత్ర భారతాన్ని తీర్చిదిద్దిన ఇటువంటి జాతీయ నాయకుల స్ఫూర్తితో మన మందరం జాతీయవాదాన్ని ముందుకు తీసుకువెళ్ళాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎ.హజరత్ రెడ్డి, సెక్రటరీ మల్లికార్జున సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర- ఉదయ గిరి: స్థానిక గ్రామ పంచాయతీ కార్యా లయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దిన వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఫ్రీడం రన్ నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన ఇచ్చేవాళ్లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసయ్య ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ గడాల్సి ఎస్ దాని వార్డ్ మెంబర్లు గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొఫెషనల్ కొరియర్స్ ఏజెన్సీ దోపిడీ

విశాలాంధ్ర- కందుకూరు: పట్టణంలోని ప్రొఫెషనల్ కొరియర్స్ ఏజెన్సీ సమస్త నిబంధనకు విరుద్ధంగా అధిక ధనం వసూలు చేస్తూ దోపిడీ చేస్తోందని కస్టమర్లు ఆరోపిస్తున్నారు. సుదూర ప్రాంతాలకు కొరియర్స్ చేయాలని వస్తున్న కస్టమర్లకు ఆర్డినరీ కొరియర్స్ లేదని స్పీడ్ కొరియర్ మాత్రమే చేయించుకోవాలని ఏజెన్సీ ప్రతినిధులు కస్టమర్లకు సూచిస్తున్నారు. దీంతో వివిధ ప్రాంతాలకు కొరియర్స్ పంపించాల్సిన కస్టమర్లకు ఏజెన్సీ ప్రతినిధుల మాటలు విని ఆందోళన చెందుతున్నారు. ఆర్డినరీ కొరియర్ ద్వారా సమయం, నగదు సేవ్ అవుతుందని భావిస్తున్న కస్టమర్లకు ప్రొఫెషనల్ కొరియర్స్ ఏజెన్సీ ప్రతినిధులు వ్యవహారంతో ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఓ ప్రముఖ వ్యక్తి ప్రొఫెషనల్ కొరియర్స్ ఏజెన్సీ ద్వారా డాక్యుమెంట్ ను పంపించాలని ఏజెన్సీ వద్దకు వెళ్లి ఆర్డినరీ కొరియర్ చేయాలని అడగగా ఆర్డినరీ కొరియర్ సర్వీస్ సక్రమంగా లేదని స్పీడ్ కొరియర్ మాత్రమే చేయించుకోవాలని సూచించడంతో విస్మయానికి గురయ్యారని ఆయన వెల్లడించారు. తనకు స్పీడ్ కొరియర్ వద్దని ఆర్డినరీ కొరియర్ మాత్రమే చేయాలని కోరగా మా దగ్గర ఆ సర్వీస్ నిలిపివేశామని దురుసుగా సమాధానం చెప్పినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కస్టమర్లకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కస్టమర్లు డిమాండ్ చేస్తున్నారు.

ఉత్తరం.. ఓ జ్ఞాపకం!

-ఆధునిక పరుగులో తెరమరుగు - జాబులు ఊసే లేక తపాలా పెట్టెలు వెలవెల

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఉత్తరం ఒక మధురమైన అనుభూతి గుండె గదిలో నిక్షిప్తమైన జ్ఞాపకాల తడి.. ఈ తరానికి తెలియని అనుభూతుల సమాహారం. ఉత్తరం కోసం ఎన్నెన్ని ఎదురు చూపులు. సాయంత్రం ఇంటికి రాగానే నాకేమైనా ఉత్తరాలు వచ్చాయా? అని అడగడంతో ఎంతో ఉత్సుకత కనిపించేది. మానవ సంబంధాలకు నిలయంగా వెలుగొందిన ఉత్తరాలు నేడు కనుమరుగయ్యాయి. ఎస్ఎమ్ఎస్, వాట్సాప్ లు, ఈ -మెయిల్ లాంటి ఆధునిక సమాచార వ్యవస్థలు రావడంతో ఉత్తరం అస్థిత్వాన్ని కోల్పోయింది. అయినా ఉత్తరాలు వంటి పెట్టుకున్న జ్ఞాపకాల సంబరం మనసును విడిపోదు.. చిన్ననాటి సంగతులు మాదిరిగా ఉత్తరం కూడా మన మస్తిష్కపు పొరల్లో ఉండిపోయింది. సాంకేతికత విప్లవం జోరందుకున్న కొద్దీ నేటితరం ఉత్తరాలంటే తెలియని పరిస్థితి ఉంది. 24 గంటలుగా స్మార్ట్ ఫోన్లతో సందేశాలు పంపడంలోనే ఆనందాన్ని వెతుక్కుంటున్న యువతీయువకులు లేఖ ప్రాధాన్యాన్ని అందులో ఆనందాన్ని తెలుసు కోలేక పోతున్నారు. స్నేహితులు బంధువులతో మనసులోని ఆలోచనలు, అనుభవాలను స్వేచ్ఛగా, ఇష్టంగా తెలియ జేయగల ఓ సువర్ణావకాశాన్ని కోల్పోతున్నారు. గతంలో ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా ఒకరి కొకరికి సంభాషణ జరిగేది. దసరా, సంక్రాంతి, దీపావళి తదితర పండుగలకు వస్తున్న సంగతి నుంచి అన్ని సంఘటనల విషయాలను, పరిణామాలను, తీరుతెన్నులను జాబుల్లో నిక్షిప్తం చేసే వారు. తమకు వచ్చే జాబులను ఆసక్తిగా చదువుకునేవారు. వచ్చిన జాబులన్నింటిని భద్రంగా దాసుకునేవారు. గుర్తుకు వచ్చినప్పుడు చదువుకుని జ్ఞాపకాలను నెమరువేసు కొనేవారు. సాంకేతిక రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా ప్రస్తుతం ఆ సంస్కృతి కనుమరుగైంది. ఈ -మెయిల్స్, చాటింగ్ ద్వారా విషయ సమాచారాన్ని చేరవేస్తూ సేకరిస్తున్నారు. దాంతో లేఖల ప్రాధాన్యాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. కాగా సాంకేతికత పెరుగుతున్న తరుణంలో ఎటువంటి సమాచారమైన క్షణాల్లో చేరు తుందనేది మరికొందరి వాదన ఆయా రోజుల్లో ఉత్తరాన్ని పోస్ట్ చేస్తే నాలుగైదు రోజుల తర్వాత చేరేది. కాని ప్రస్తుతం క్షణాల్లోనే సమాచారం వచ్చేస్తుంది. ఎక్కడ ఎం జరిగినా మనకు వెంటనే సమాచారం రావడంతో చేరుకోగలుగుతున్నాము.

సాంకేతికత మంచిదే..

సాంకేతికత అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులతో ఎప్పటికప్పుడు స్మార్ట్ ఫోన్ల ద్వారా సమాచారం క్షణాల్లో చేరుతుంది. ఫలితంగా ఎక్కడ ఏం సంభవించినా వెంటనే హాజరుకాగలుగుతున్నాం. ఒకరి నుంచి ఒకరికి వెంటనే సమాచారం అందజేయగలుగుతున్నాం. సమస్య పరిష్కారం కూడా అదే రీతిలో జరుగుతుంది. సమాచారం వ్యవస్థ బాగా అభివృద్ధి చెందింది.

- యాళ్ల శివకుమార్ రెడ్డి, సాఫ్ట్‌వెర్ ఇంజినీర్.

గొప్ప సంస్కృతి

లేఖలు రాయడం గొప్ప సంస్కృతి. నెహ్రూ జైల్లో ఉన్నప్పుడు ఇందిరాగాంధీకి ఉత్తరం రాశారు. అది ఆమెను ఎంతో ప్రేరేపించింది. ఇలాంటి ఉత్తరం మధురమైన జ్ఞాపకం. మనం చెప్పాలనుకున్న విషయాలను, ఆలోచనలు, భావాలను చెప్పడం కంటే ఉత్తరాలలో చక్కగా రాసి పంపవచ్చు. నేను చిన్నప్పటి నుంచి కళాశాలలో చదివే వరకు లేఖలు రాసి స్నేహితులు, బంధువుల క్షేమ సమాచారాలను తెలుసుకొనేవాడిని. ఇప్పటికీ వాటిని దాచుకున్నాను. నా స్నేహితులు ఎప్పుడైనా గుర్తుకు వస్తే వాటిని తీసి చదివి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉంటాను.

- నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, వైసీపీ యువనాయకుడు.

దేశ సమగ్రత, సౌభ్రాతృత్వం, ఔన్నత్య పరిరక్షణకు యువత సిద్ధంగా ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏ దేశ మేగినా, ఎన్ని భాషలు నేర్చినా భారతదేశ సమగ్రతను, సౌభ్రాతత్వాన్ని, ఔన్నత్యాన్ని కాపాడటానికి యువత సదా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు యువతకు పిలుపు నిచ్చారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా పాటిస్తున్న జాతీయ ఐక్యతా దినోత్సవం సోమవారం ఉదయం నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు 3 కె రన్ నిర్వ హించారు. వివిధ కళాశాలల విద్యార్ధిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత కస్తూర్బా కళాక్షేత్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు, నెల్లూరు నగర మేయర్ స్రవంతి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నెల్లూరు నగర మేయర్ స్రవంతి జెండా ఊపి ఏక్తా రన్‌ను ప్రారంభించారు. కలెక్టర్, ఇతర అధికారులతో కలసి స్వయంగా 3 కె రన్‌లో పాల్గొని విద్యార్ధిని విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నెల్లూరు మేయర్ స్రవంతి మాట్లాడుతూ మన దేశంలో ఎన్నో మతాలు, కులాలు ఉన్నప్పటికీ భారతజాతి మొత్తాన్ని ఏకతాటి పై నిలిపే దేశ ఔన్నత్యం ఎంతో గొప్పదన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా స్వాతంత్రం సముపార్జించి 75 వసంతాలు పూర్తయిన వేళ దేశవ్యాప్తంగా ఉన్న 750 జిల్లాలలో ప్రతి జిల్లాలో 100 ప్రదేశాలలో మొత్తం 75 వేల ప్రదేశాల్లో 3కె రన్ నిర్వహణకు ఏర్పాట్లు చేశారన్నారు. ప్రజల్లో జాతీయతా భావాన్ని నింపేందుకు మన జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, ప్రతి మండలంలో 3 ప్రాంతాల్లో 3 కె రన్ ఏర్పాటు చేశామన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక కూడా వేర్వేరుగా ఉన్న వివిధ సంస్థానాలను తమ నాయకత్వ లక్షణాలతో, ఉక్కు సకల్పంతో ఆనాటి ఉప ప్రధాని, హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ విలీనం చేశారన్నారు. రాష్ట్రాలకు సర్వ హక్కులు కల్పిస్తూనే, దేశమంతా ఐక్యతగా ఉండేలా రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఈ సందర్భంగా స్మరించు కోవడం ఆవశ్యకమన్నారు. స్వతంత్ర భారతాన్ని తీర్చిదిద్దిన జాతీయ నాయకుల స్ఫూర్తితో అందరూ జాతీయవాదాన్ని ముందుకు తీసుకెళ్లా లన్నారు. ముఖ్యంగా యువత ఇతర దేశాలకు వెళ్లినా, ఎన్ని భాషలు నేర్చినా అవసరమైన సందర్భంలో భారతదేశ సమగ్రతను, సౌభ్రాతృ త్వాన్ని, ఔన్నత్యాన్ని కాపాడటానికి సదా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా యూనిటీ రన్‌లో పాల్గొన్న యువతీ యువకులను కలెక్టర్ అభినందించారు. తరువాత విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ ప్రతిజ్ఞ

చేయించారు.ఈ కార్యక్రమంలో సెట్నెల్ సీఈవో పుల్లయ్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి మహేందర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి కనకదుర్గ భవాని, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.

ఇక రాసేది లేదు రుద్దడమే..!

- పరీక్ష విధానంలో సమూల మార్పు
- నవంబర్ 2 నుండి నూతన విధానంలో పరీక్షలు

విశాలాంధ్ర- ఉలవపాడు: విద్యా విధానంలో సమూల మార్పులు తెచ్చే చర్యలలో భాగంగా రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ నూతన వరవడికి తెరలేపింది ప్రస్తుతం ఉన్న తరుణంలో పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికీ బాల్యం నుంచే పోటీ తత్వం నెలకొలిపేలా క్లాస్ బేస్ టెస్ట్ తరగతి గది నుంచే నైపుణ్యం సాధించే విధంగా విద్యావిధానాన్ని ఆచరణలో తెచ్చేందుకు పరీక్షా ప్రణాళికలో సమూల మార్పులు తీసుకొచ్చింది. ఈ క్రమంలో గతంలో మాదిరి పేరాలు పేరాలు రాయకుండా సూటిగా ఆబ్జెక్టివ్ మెథడ్ లో ఓఎంఆర్ షీట్ పై సరైన సమాధానాన్ని రుద్దటమే(సిబిఏ) అనే విధానాన్ని ప్రవేశపెట్టింది . దీని ద్వారా విద్యార్థి తరగతి గదిలోనే ఉపాధ్యాయుడు బోధన ద్వారా పాఠ్యపుస్తకంలోని ప్రతి అణువణువు సూక్ష్మంగా పరిశీలించి సరైన జ్ఞానాన్ని సంపాదిస్తేనే ఈ విధానంలో మార్పులు సాధ్యమవుతాయి. అంతే కాకుండా ప్రస్తుత తరుణంలో ఎంసెట్ నీట్ వంటి ఉన్నత స్థాయి పరీక్షలను ఈ పద్ధతిలోనే జరుగుతుండటంతో చిన్ననాటి నుంచే పిల్లలు అలవాటు చేసుకునే విధానం బాగుందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు . అయితే విద్యార్థులు ఈ పరీక్షా విధానంలో మంచి ఫలితాలు సాధించాలంటే పాఠ్య పుస్తకాలతో పాటు సంబంధిత విషయంపై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకొని పరీక్షకు సిద్ధం కావలసి ఉంటుంది. ఈ పద్ధతి ద్వారా గతంలో ఉన్న ఎస్ఏ 1, ఎస్సే 2 వంటివి తొలగించి సంవత్సరంలో మూడు సార్లు క్లాస్ బేస్ ఎగ్జామినేషన్ నిర్వహించినట్లు ప్రాథమిక సమాచారం. నవంబర్ 2 నుంచి ఈ పరీక్ష విధానంలో పరీక్షలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో కొంత గందరగోళం ఏర్పడినప్పటికీ ఉపాధ్యాయులలో ఇప్పటికే మాదిరి ప్రశ్నపత్రాలు అందడంతో విద్యార్థుల సమస్యలు నివృత్తి చేసి పరీక్షకు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ విధానం వల్ల విద్యార్థులలో పుస్తక పఠనం అలవాటుగా మారడంతో పాటు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలని ఉపాధ్యాయులు తెలుపుతున్నారు.

దేశ ఐక్యతను కాపాడటానికి యువత సిద్ధంగా ఉండాలి: జడ్పీటీసీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఏ దేశ మేగినా, ఎన్ని భాషలు నేర్చినా భారతదేశ ఐక్యత ను, సమగ్రతను, సౌభ్రాతత్వాన్ని, ఔన్నత్యాన్ని కాపాడటానికి యువత సిద్ధంగా ఉండాలని జడ్పీటీసీ ఇంటూరి భారతి యువత కు పిలుపు నిచ్చారు. మండలంలోని బడేవారిపాలెం సచివాలయం పరిధిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సోమవారం బడేవారిపాలెంలో జడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక ఆధ్వర్యంలో 3 కె రన్ నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఇంటూరి భారతి మాట్లాడుతూ మన దేశంలో ఎన్నో మతాలు, కులాలు ఉన్నప్పటికీ భారత జాతి మొత్తాన్ని ఏకతాటిపై నిలిపే దేశ ఔన్నత్యం ఎంతో గొప్ప దన్నారు. స్వతంత్ర భారతాన్ని తీర్చిదిద్దిన ఇటువంటి జాతీయ నాయకుల స్ఫూర్తితో మన మందరం జాతీయ వాదాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక, పంచాయతీ కార్యదర్శి మర్రిపూడి మాధవి, పాఠశాల హెచ్.ఎం. శాంతి, గ్రామ నాయకులు నలమోతు చంద్రమౌళి, ఇంటూరి హరిబాబు సచివాలయ సిబ్బంది, యంఎల్ హెచ్ పీ.అనూష ఏఎన్ఎం, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎంఎస్ఎం ప్రభుత్వ పాఠశాలలో ఎన్.ఎం.ఎస్ ఎగ్జామ్ రాయబోతున్న విద్యార్థులకు యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో పరీక్షకు కావలసిన మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవ వాలంటీర్స్ మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ ఎగ్జామ్స్ కి సంబంధించి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, యూత్ ఫర్ సేవ వాలంటీర్స్ పూర్ణచంద్, తరుణ్ కుమార్, అఖిల్,ఉమ మహేశ్వర్ అమృత్ కుమార్,బాబీ భగత్ పాల్గొన్నారు.

అదాని కృష్ణపట్నం పోర్టులో ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: అదాని కృష్ణపట్నం పోర్టులో సోమవారం సాయంత్రం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా పోర్టు ఉద్యోగులు యూనిట్ వాక్ నిర్వహించారు. భారతదేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం లో భాగంగా పోర్టు పరిపాలన భవనం నుంచి ఉద్యోగులు, కార్మికులు, భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు యూనిట్ వాక్ ను అదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ సంజయ్ కోత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ ఐక్యత ను కాపాడుకోవడానికి దేశం సమగ్రత , భద్రత కు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కార్మికులు దేశ ఐక్యత సమగ్రత ను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మోహిత్ షికావత్, ఫైనాన్స్ కంట్రోలర్ జి శ్రీకాంత్, కెప్టెన్ పాడియా, ధర్మ ప్రకాష్ ,హెచ్ ఆర్ డి జిఎం జి. శ్రీనివాస్, సెక్యూరిటీ డిజిఎం దివ్య ప్రణీత్, వివిధ విభాగాలు హెచ్ఓడి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర- ఉదయగిరి: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని జి చెరువుపల్లి సంజీవ్ రాజు పల్లి లలోని ఎస్సీ బీసీ కాలనీలలో మన ప్రభుత్వం గడపగడపకు కార్యక్రమం జరిగింది స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలు తాను దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఎవరైనా అర్హులై సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. సంజీవ రాజు పల్లి క చెందిన కేశవరాజు ఓ రైలు ప్రమాదంలో కాలు కోల్పోయి నందున అతనిని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా అతని భార్యకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించి ఆదుకుంటామన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలపాలన వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ ఎంఈఓ మస్తాన్ వలి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిబాబు, సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మ, సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ కి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ గీత, దాసరపల్లి ఎంపీటీసీ సుభాన్, ఉదయగిరి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజ హుస్సేన్ , ఏడుకొండలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జలదంకిలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు

విశాలాంధ్ర- జలదంకి: మండల కేంద్రమైన జల్ లింక్ లోని స్థానిక బస్టాండ్ సెంటర్లో బిజెపి యువ నాయకులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం సోమవారం జరిగింది. మండలంలోని పలు గ్రామాల పట్టభద్రులు తమ ఓటు నమోదు చేసుకున్నారు. జల్లంకి మండల తహశీల్దార్ కార్యాలయంలో కానీ, సచివాలయాల్లో కానీ ఎక్కడా కూడా ఓటునమోదు చేయకపోతుండడంతో శ్రీనాథ్ రెడ్డి చేపట్టిన కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది.

పెంచలకోన శాశ్వత అన్నదానంకు విరాళం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలోని పెంచలకోన లక్ష్మినర సింహ స్వామి ఆలయలంలోని శాశ్వత అన్నదానంకు సోమవారం కడప జిల్లా నందలూరు వాస్త వ్యులు మోదపోతుల సిద్ధమ్మ కుమారుడు రాము, సుభాషిణి లక్ష నూట పదహారు ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకుల ద్వారా ఆలయ సిబ్బందికి అందించారు.

నిర్దిష్ట గడువులోపు పరిష్కరించండి: ఇన్‌చార్జ్ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, గడువులోపు సమస్యకు శాశ్వత పరిష్కారం అందిం చాలని ఇంచార్జ్ కమిషనర్ చెన్నుడు సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ముందుగా 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమం ద్వారా ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు ప్రజల సమస్యలను ఫోన్ ద్వారా తెలుసుకుని సంబంధిత అధికారులకు ఇంచార్జ్ కమిషనర్ సూచనలు జారీచేశారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరించి గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ విభాగం ఉన్నతాధికారి తమకు సంభందించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడువులోపు సమస్యలు పరిష్కారం కావాలని ఇంచార్జ్ కమిషనర్ స్పష్టం చేసారు. స్పందన వేదికలో 'డయల్ యువర్ కమిషనర్' ద్వారా 20, కార్యాలయం వేదికగా 28 విజ్ఞప్తులను అందుకున్నామని, గడువులోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఇంచార్జ్ కమిషనర్ తెలిపారు. స్పందన వేదికలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దొంగ పత్రాలతో స్థలం కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బుచ్చిలో స్వామిజీ స్థలం దొంగ పత్రాలతో కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చక్రధర్‌బాబు కు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. 25 ఏళ్ల క్రితం ముంబయి రోడ్ లో 35 అంకణాల స్థలాన్ని సుబ్బరామయ్య స్వామి ఆశ్రమం కోసం కొనుగోలు చేశారు. అనధికారంగా విఆర్ఓ ఇచ్చిన పత్రంతో స్థలాన్ని తండ్రి కొడుకుకు తన ఆధీన ఆస్తిగా రిజిస్ట్రేషన్ చేశారు. కోటిన్నర విలువ చేసే ఈ స్థలం కబ్జాకు వైసిపి నేతల హస్తం వుంది. పోలీసులు రాజకీయ ఒత్తిడితో చర్చలు తీసుకోలేదు. సమాజ శ్రేయస్సు కోసం స్వామిజి ఆస్తిని తిరిగి ప్రభుత్వం స్వాధీన పరిచే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామయ్య స్వామిజి తో బాటు బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, బుచ్చి మున్సిపాలిటి అధ్యక్షులు రామిశెట్టి మోహన్ బాబు పాల్గొన్నారు.

శ్రీనివాసులు రెడ్డి మృతికి ఏపీయూడబ్ల్యూజే సంతాపం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మిత్రులు, సీనియర్ జర్నలిస్ట్, ఏపీయూడబ్ల్యూజే కు సుదీ ర్ఘ కాలం సేవ లందించిన పొదలకూరు కు చెందిన కె శ్రీనివాసులు రెడ్డి మృతికి నెల్లూరు ఎపియుడబ్ల్యుజె తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది.

ఘనంగా యూనిటీ రన్

విశాలాంధ్ర-నెల్లూరు: నగర పంచాయతీ అల్లూరులోని ఎంపీడీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కూడలి దాకా యూనిటీ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. .కలెక్టర్ ఆదేశాల మేరకు సర్దార్ వల్లభ భాయ్ పటేల్ జన్మ దినాన్ని పురస్కరించుకొని సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు దర్శి గుంట శశి రేఖ ఎంపిడిఓ శ్రీదేవి నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్ యంఈఓ సచివాలయాల సిబ్బంది వలంటీర్లు మండల ప్రజా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని సంజీవరాజు పల్లి ఎంపీపీ ఎస్ ఎంపీపీ ఎస్ జి సి పల్లి హెచ్ డబ్ల్యు పాఠశాలను స్థానిక మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి సోమవారం తనిఖీ చేశారు. మంజు రాజు పల్లి పాఠశాల విద్యార్థుల చేత ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థిని విద్యార్థుల పఠనా సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలించారు. నవంబర్ 2 నుంచి జరగబోయే క్లాస్ రూమ్ వేస్ట్ అసైన్మెంట్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చారు. జీసిపల్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు కలిసి భోజనాన్ని రుచి చూశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం రుచిగా శుచిగా భోజనాన్ని తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాలను ప్రభుత్వం అందజేసిన రసాయనలతో శుభ్రపరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలేజా ఉన్న నాయకుడు కడివేటి

-యువ నేతపై మండల వ్యాప్తంగా ప్రశంసలు

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి కలేజా వున్న నాయకుడుగా గ్రామ రాజకీయాల్లో ఎదుగుతూ వస్తున్నారు. ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామంలో ఎప్పటి నుండో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరిస్తున్నారు. ముఖ్యంగా నిరుపేదల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నారు. మంత్రి కాకణి చొరవతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. పంచాయతీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇటీవల కాలంలో డ్రైనేజీ ,పరిశుద్ధం, రోడ్లు, తదితర కార్యక్రమాలపై స్పందించారు .మండల వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను మంత్రి ఆదేశాల మేరకు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా మంత్రి ఆదేశాల మేరకు మనుబోలు గ్రామంలో తన అనుచరులతో కలిసి గడపగడపకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తీసుకెళ్లారు. మనుబోలులో త్వరలో జరగనున్న గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రణాళికలో విజయవంతం చేసేందుకు సన్నద్ధ అవుతున్నారు. మండలంలో వైసీపీ కార్యక్రమాల అమల్లో కీలక పాత్ర పోషిస్తూ, పార్టీ కార్యక్రమాల్లో యువనేత చురుగ్గా చేపడుతూ శభాష్ అనిపించుకుంటున్నారు.

అందరికీ షాదీ తోఫా వర్తింపచేయాలి: ఏడబ్ల్యూఏ చైర్మన్

విశాలాంధ్ర- రాపూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి ముస్లిం కమ్యూనిటీకి చెందిన షాదీ తోఫాను 10 వతరగతి చదివిన వారికి రూ.లక్ష లేదా, రూ లక్ష ఇరవై వేలు ఇస్తామని ప్రకటించారు.10 వతరగతి లోపు చదివిన వారికి కూడా షాదీ తోఫా కింద రూ 75 వేలు ప్రకటించి నిరుపేద ఆడ బిడ్డలను ఆదుకోవాలని రాపూరు మండల ఆర్ఫ్ వెల్ఫేర్ అసోసి యేషన్ చైర్మన్ పఠాన్ నూరే నబి తెలిపారు. ఈ సందర్భంగా పఠాన్ మాట్లాడుతూ అక్షరా స్యత,నిరా క్షరాస్యత గల వారం దరికి షాదీ తోఫా కింద ఆర్థిక సాయం అందించి ముస్లిం కమ్యూనిటీ లో గల పేద ఆడబిడ్డలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఆర్ వేల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ పఠాన్ నూరేనబి తెలిపారు.

కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ముందుంటా..

- టిడిపి సిటి ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పార్టీ బలోపేతం కోసం క్షేత్ర స్థాయి లో కార్యకర్తలు పడే కష్టాలను తాను కూడా అనుభవిం చా నని... అందుకే కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ముందుంటానని టిడిపి నెల్లూరు సిటి ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కార్యకర్తల రెక్కల కష్టం వల్లే సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలో సిటీ నియోజకవర్గంలో ప్రథమ స్థాయిలో ఉందన్నారు.. 13,14 46 డివిజన్ కు సంబంధించిన కార్యవర్గ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఓట్లు, ఫేజ్ టు ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా పూర్తి చేయాలని ఎవరికి ఎప్పుడు అవసరం వచ్చినా అందు బాటులో ఉంటారని కోటంరెడ్డి తెలిపారు. కన్వీనర్లకు ఏమైనా సమస్యలు ఎదురైతే నేరుగా తనకు ఫోన్ చేయాలని సూచించారు. అందరం సమిష్టిగా కృషి చేసి సిటీ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్ కు అత్యధిక ఓట్లు పోల్‌కు కృషి చేయాలన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

విశాలాంధ్ర- తోటపల్లి గూడూరు: తోటపల్లిగూడూరు మండలంలో సోమవారం నిర్వహించిన జాతీయ సమైక్య త దినోత్సవంతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి వేడుకలు అంబరా న్నంటాయి. సౌత్ ఆములూరులో ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా, చెన్నుపల్లిపాలెం హైస్కూల్ లో ఫణి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వక్తలు ప్రసంగిస్తూ పౌరులు ఆరోగ్యంగా, బలంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. కుల, మత భేదాలు లేకుండా ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండాలని కన్నం ఎంపీడీవో శ్రీమతి హేమలత సూచించారు. జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమైక్యత దినోత్సవం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఇదేవిధంగా మండలం లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల్లో. అలాగే తోటపల్లిగూడూరు ప్రభుత్వ జూనియర్, కోడూరు గురుకులంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు, సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. వేడుకల్లో ప్రధానో పాధ్యాయులు బి. రామానుజయ్య, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మోహన్, శ్రీనివాస్ ప్రసాద్ బుజ్జయ్య, మురళి, వ్యాయామ ఉపాధ్యాయిని సుమతి, విజయలక్ష్మి, నళిని, వాణి, పద్మజ, వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- వలేటి వారిపాలెం: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

సందర్భం గా లింగ సముద్రం మండలం లోని లింగ సముద్రం గ్రామ పంచాయతీ పరిధి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి కోటయ్య స్వామి సెంటర్ వరకు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా 2కె రన్ నిర్వహించారు. విద్యార్థులకు జాతీయ సమైక్యత భావాలను గురించి తెలిసే విధంగా ఐక్యత దినోత్సవం ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు స్కూల్ హెడ్మాస్టర్ సూర్య ప్రకాష్, పాఠశాల సిబ్బంది, గ్రామ సర్పంచ్ పులి పెద రాఘవులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, విద్యార్థులు, గ్రామ నాయకులు, ప్రజలు అందరి సహ కారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

ఘనంగా ఏక్తా దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర- మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలులో ఏక్తా దినోత్సవ ర్యాలీ సోమవారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా ఏకతా దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు .ఆయన దేశంలోని 500 పైగా సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. ఆయన జ్ఞాపకార్థం ఈరోజు త్రీ కే రన్ కూడా నిర్వహించామని పేర్కొన్నారు. మండలంలోని అన్ని శాఖలు కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. మనుబోలు బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డేవిడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మరించుకుంటూ ఆయన జ్ఞాపకార్థం ఏక్ తా దినోత్సవం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు . భారతదేశం మొత్తం ఈరోజు ఒక పండుగ వాతావరణం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మరించుకుంటూ ఈ కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన మేలును చూసి ఆయనకు ఉక్కుమనిషిగా పేరు ఉందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్ఞాన ప్రసూన, డిప్యూటీ తహశీల్దారు బాల కోటమ్మ, వీఆర్వో నాగార్జున రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రమణ, ఆదిశేషు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బివి నగర్ కెఎన్ఆర్ పాఠశాల నుంచి జాతీయ సమైక్యతా ర్యాలీ నెల్లూరు నగరంలోని భక్తవత్సల నగర్ కే. ఎన్.ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల నుంచి కరెంట్ ఆఫీస్ సెంటర్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు పరుగు , ర్యాలీ 10 ఆంధ్ర నేవల్ ఎన్.సి.సి.కేడెట్లచే నిర్వహించారు. ఈ కార్యక్రమం అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ,నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ ర్యాలీ లో నగరపాలక ఉన్నత పాఠశాల,వి.ఆర్.నగర్ ఎన్.సి సి.కేడెట్లు,కే. ఎన్.ఆర్.ఆర్మీ కేడెట్లు అసోసియేట్ ఎన్.సి.సి.ఆఫీసర్ వి.మోహన్ రెడ్డి ,పి.ఐ స్టాఫ్ అల్తాఫ్, పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- సీతారాంపురం: సీతారామపురం మండలం సీతారాంపురం గ్రామం పంచాయతీ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. సీతారాంపురం పంచాయతీ లోని ఉన్నత పాఠశాలల పిల్లలతో యూనిటీ రన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారిప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



విశాలాంధ్ర- ముత్తుకూరు: తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను మండలంలోని మండ ల పరిషత్ కార్యాలయంలో, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. మండల పరిషత్ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి ఎంపీపీ గండవరపు సుగుణ పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో ప్రత్యూష వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర పోరాటంలో ఆయన పోరాటం తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నవీన్, సూపర్ ఇండెంట్ లక్ష్మణ రావు, కార్యాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు గండవరపు సూరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు చెంచురామయ్య సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన స్వాతంత్ర సమరంలో చేరేసిన పోరాటాలను, దేశ ఉప ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని వివిధ గ్రామం పంచాయతీ లో సోమవారం జాతీయ ఐక్యతా దినోత్సవం ఆయా సర్పంచ్ లు, ఎంపిటీసిల ఆధ్వర్యం లో 3కె రన్ నిర్వహించారు. అనంతరం మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ ఐక్యతను కాపాడుకోవడానికి దేశం సమగ్రత, భద్రత కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ దర్శికత, చర్యల వలనే సాధ్యమైన దేశం ఏకీకరణ స్ఫూర్తితో మనమందరం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు దేగా వెంకటేశ్వర్లు, ఇరుపని సతీష్,యాళ్ల సుబ్బరాజ్యం, పారాబత్తిన కొండమ్మ,ప్రగడ లక్ష్మమ్మ, చెన్నెబోయిన ఓబులుకొండయ్య, అనుమోలు అమరేశ్వరి, మన్నం వెంగమ్మ, వింజం వెంకటేశ్వర్లు, దుగ్గిరాల రాఘవులు,సాదు శ్రీలత ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర పంచాయతీ కార్యదర్శులు రవికుమార్,అనిల్, ఏడుకొండలు, రాంబాబు, వెంకటేశ్వర్లు, స్వాతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కోవూరు: భారత దేశం ఐక్యంగా ఉండాలనే లక్ష్యం తో కృషి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని డిఏబి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సర్దార్ వల్ల బాయ్ పటేల్ జయంతిని పునస్కరించుకొని సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నుండి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీహరి. జడ్పీటీసీ కవరగిరి శ్రీలత, సర్పంచ్ యాకసిరి విజయ, ఉప సర్పంచ్ మైనుద్దీన్, వార్డు సభ్యులు అత్తి పల్లి అనూప్ రెడ్డి, ఎంపీటీసీ వేణుగోపాల్, ఇఓ. శివకుమార్, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- మర్రిపాడు: జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నుంచి పంచాయతీ కార్యదర్శి సికిందర్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని మర్రిపాడు సెంటర్ లో ఏక్ థ తిన్ రన్ ను నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఏక్ థ తిన్ రన్ ర్యాలీ లో భాగంగా మర్రిపాడు జూనియర్ కళాశాల విద్యార్థులు జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల తో కలిసి మర్రిపాడు బస్టాండ్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు వెంకటయ్య, మర్రిపాడు పంచాయతీ సెక్రెటరీ సికిందర్, జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం, జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్తీక దీపాన్ని వదిలిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: కార్తీక కోటి సోమవారం సందర్భంగా సింహపురి కార్తీక మహా దీపోత్సవ సమితితో కలసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్తీక దీపాన్ని వదిలారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఇరగాలమ్మ దేవస్థానం సెంటర్, గణేష్ నిమజ్జన ఘాట్లో కార్తీక కోటి సోమవారం సందర్భంగా సింహపురి కార్తీక మహా దీపోత్సవ సమితితో కలసి కార్తీక దీపం, ఆకాశ దీపాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వదిలారు. నవంబర్ 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు కేరళ మహిళల పంబ మేళ, కోలాటాలు, మహిళా మంగళ వాయిద్యాలు అనేక రకాల సాంస్కృతిక దళాలు ముందుకు సాగుతూ, వారి వెనుక 1008 మంది మహిళలతో కార్తీక దీపాలు చేతపట్టుకొని శోభాయాత్ర గణేష్ నిమజ్జన ఘాట్ వరకు జరుగుతుందని, ఆకాశదీపాలు, సాయంత్రం 6 గంటలకు గంగాహారతి పుట్టిన హరిద్వార్ నుంచి అర్చకులు వచ్చి గంగాహారతి ఇస్తారన్నారు. మహిళలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. నవంబర్ 7వ తేదీ సింహపురి కార్తీక మహాదీపోత్సవ సమితి ఆధ్వర్యంలో జరగబోయే కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి, మిద్దె మురళీ కృష్ణా యాదవ్,

సింహపురి కార్తీక మహాదీపోత్సవ సమితి కోశాధికారి ఏ.వి.ఆర్. మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, మల్లిక, ఉపాధ్యక్షులు నాగలక్ష్మి, సువర్ణ, పద్మప్రియ, సభ్యులు పార్వతి, జయప్రద, శైలజ, ప్రవీణ పాల్గొన్నారు.